# గ్రీన్ వుడ్‌లో బతుకమ్మ వేడుకలు





## -హాజరైన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి

**వరంగల్, అక్టోబర్ 13, మనం న్యూస్ :** బతుకమ్మ పండుగను పురస్కరించుకొని హనుమకొండ హంటర్ రోడ్డులోని గ్రీన్ వుడ్ హై స్కూల్ లో బతుకమ్మ వేడుకలు పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మను పేర్చి, స్కూల్ సిబ్బందితో, విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడి పాడారు. తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను అందరు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. స్కూల్ డైరెక్టర్ భరద్వాజ నాయుడు, ప్రిన్సిపాల్ మంజులదేవి, ఏసిఓ రుమానా, ఉపాధ్యాయురాలు నాగరాణి, శోభ, మమత, శైలజ, విజయశ్రీ, కల్పన పాల్గొన్నారు.





# జనసేన పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి



**పాలకుర్తి, అక్టోబర్ 13, మనం న్యూస్ :** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గం లో జన సేన పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వెల్దుర్తి నగేష్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ పోటీ చేయనున్నట్లు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభ్యర్థులను నియమిస్తున్నట్లు వారు చెప్పారు పాలకుర్తి నియోజకవర్గం నుండి తనకు టికెట్ కేటాయించారని రాబోయే ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల ప్రజలు నాకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 32 మంది నియోజకవర్గాలలో జనసేన పార్టీ అభ్యర్థులు బరిలో ఉంటారని తెలిపారు. తెలంగాణ లో జనసేన పార్టీ యువతకు ప్రాధాన్యత ఇస్తున్నారని, వారిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. రాష్ట్రంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా ఎదగాలని, పార్టీని స్థాపించరాని అన్నారు. ఈ నెలలో భారీ బహిరంగ సభ నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు జలకం శివ కుమార్, ఈదునూరి సతీష్, మహేష్, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో 255వ రోజు అన్నదానం



**వరంగల్, అక్టోబర్ 13, మనం న్యూస్ :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాకు చెందిన అనిశెట్టి దుర్గమ్మ పెద్ద రాజయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు, కోడలు అనిశెట్టి పరమేశ్వర్ కవిత, మనుమలు, మనవరాండ్లు, కొప్పోలు శరత్‌హర్షిత, అనిశెట్టి సాయితేజ సహకారంతో హనుమకొండలోని ములుగు రోడ్ లో గల స్వయంకృషి వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు 255 వ రోజు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వీ, ఉప్పరపల్లి రాజ్ కుమార్, అనిశెట్టి పరమేశ్వర్ కవిత, కొప్పోలు హర్షిత ,శరత్, అనిశెట్టి సాయితేజ, మునిగాల రాంప్రసాద్, జ్యోతి, భావన, సృజన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్‌కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్) , ఊరటి రవికుమార్ , యాద రవికుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సిఐఎస్‌ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ పాల్గొనడం జరిగింది.

## జాతీయ క్రీడల్లో సత్తా చాటాలి

### -డివైఎస్ఓ అశోక్ కుమార్



**వరంగల్, అక్టోబర్ 13, మనం న్యూస్ :** గోవాలో జరిగే 37వ జాతీయ క్రీడల్లో తెలంగాణ రెజ్లర్లు రాణించి ఎక్కువ పతకాలు సాధించాలని హనుమకొండ జిల్లా క్రీడలు యువజన అధికారి జి.అశోక్ కుమార్ ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జాతీయ క్రీడల్లో పాల్గొనే తెలంగాణ రెజ్లర్ల ఎంపిక పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా డివైఎస్వో మాట్లాడుతూ భారత ఒలింపిక్ క్రీడలుగా అభివర్ణించే జాతీయ క్రీడల్లో రాణించి తెలంగాణకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. జాతీయ క్రీడల్లో పాల్గొనే రెజ్లర్లకు అన్ని సౌకర్యాలను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కల్పిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం మాట్లాడుతూ రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అడ్ హక్ కమిటీ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర సెలక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొదటిసారిగా జాతీయ క్రీడలకు తెలంగాణ నుండి అధిక సంఖ్యలో రెజ్లర్లు అర్హత సాధించడం సంతోషదాయకమన్నారు. జాతీయ క్రీడల్లో పతకాలు సాధించే తెలంగాణ క్రీడాకారులకు నజరానాలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి దాదాపు 120 మంది క్రీడాకారులు ఈ ఎంపికలకు హాజరైనారు. ఈ కార్యక్రమంలో రెజ్లింగ్ కోచ్ కె.రాజు, వివిధ జిల్లాలతో పాటు తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

## తీగల భరత్ గౌడ్ సన్మానించిన జాతీయ యువమోర్చా అధ్యక్షులు ఎంపీ తేజస్వి సూర్య



**హసన్‌పర్తి, అక్టోబర్ 13, మనం న్యూస్ :** హనుమకొండ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు తీగల భరత్ కుమార్ గౌడ్ ను బీజేవైఎం జాతీయ అధ్యక్షులు బెంగళూరు సౌత్ ఎంపీ అయిన తేజస్వి సూర్య, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణులు సన్మానించారు. బుధవారం రాజధాని నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ని ర్వహించిన భారతీయ జనత యువ మోర్చా జిల్లా అధ్యక్షులు సోషల్ మీడియా కన్వీనర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు తీగల భరత్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం జాతీయ అధ్యక్షులు తేజస్ సూర్య పాల్గొని రాబోయే ఎన్నికల యువమోర్చా పాత్ర గురించి దిశ నిర్దేశం చేశారు. యువమోర్చా కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లిన నాయకులను ప్రోత్సహించి సన్మానం చేయడం జరిగిందని భరత్ కుమార్ గారు తెలిపారు.

## బిఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

### -పత్తిపాక సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి




**శాయంపేట, అక్టోబర్ 13, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాతే గ్రామాల అభివృద్ధి జరిగిందని పత్తిపాక గ్రామ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం గండ్ర దంపతుల ఆదేశాల మేరకు సర్పంచ్ సగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ రాష్ట్ర సమితి అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని మళ్లీ అధికారంలోకి వచ్చి కెసిఆర్ హ్యాట్రిక్ సాధిస్తాడని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని గండ్ర దంపతులు అహర్నిశలు కష్టపడుతూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ అభివృద్ధి పథంలోముందుకు తీసుకొచ్చారని అన్నారు. అదేవిధంగా శాయంపేట మండలంలోని 24 గ్రామ పంచాయతీల సర్పంచులు కార్యదర్శులు కష్టపడుతూ తన గ్రామాలకు పేరు రావాలని అవార్డులు రావాలని కష్టపడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తున్నామని. గత కొన్ని సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని తెలంగాణ రాష్ట్రం వచ్చాక అభివృద్ధి చేసి దేశంలోనే నెంబర్ వన్ స్థానం తెలంగాణ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు పసుల ప్రవీణ్, పిఎసిఎస్ డైరెక్టర్ కందగట్ల ప్రకాష్, సీనియర్ నాయకులు గంట శ్యామ్ సుందర్ రెడ్డి, బండ నారాయణరెడ్డి ,వార్డు మెంబర్ గజ్జి ఐలయ్య ,యూత్ అధ్యక్షులు పెండెల కిరణ్, ఎడ్ల రజిత, బోగం సాంబరాజు, పల్లెబోయిన రవి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రొఫెసర్ గాదే దయాకర్



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 13, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రొఫెసర్ గారి దయాకర్ అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని 11 మంది అభ్యర్థులు టికెట్స్ కోసం బరిలో ఉన్నారని ఎవరికి టికెట్ వచ్చినా పార్టీ కోసం పని చేస్తామని కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని రాష్ట్రంలో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపడతారని ఆయన అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని 44 గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేశానని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి మంచి బలం ఉన్నదని వారు గుర్తు చేశారు ఈ సమావేశంలో కాదే రాములు అబ్రహం చింత భాస్కర్ ఐలపాక భూషణ్ శ్రీనివాస్ రెడ్డి మారపాక వెంకటస్వామి లతోపాటు పలువురు పాల్గొన్నారు.



# పోలీస్ తనిఖీల్లో గంజాయి లభ్యం, ముగ్గురు స్మగ్లర్ల అరెస్టు





**వరంగల్, అక్టోబర్ 13, మనం న్యూస్ :** రెండు వేర్వేరు సంఘటనల్లో గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడతున్న రెండు ముఠాల్లో ముగ్గురు సభ్యులను ఇంతేజార్ గంజ్, మిల్స్ లనీ పోలీసులు అరెస్టు చేసారు. వీరిని నుండి సూమారు పది లక్షల విలువ గల 50 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిలో ఒడిషా రాష్ట్రానికి చెందిన జన్కర్ మెహెర్ (24), మోహన్ చలన్ (33), జ్యోతి ప్రకాశ్ దలాయి (34), లను పోలీసులు అరెస్టు చేసారు.అరెస్టుకు సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి వివరాలను వెల్లడిస్తూ పోలీసులకు పట్టుబడిన రెండు ముఠాలకు చెందిన సభ్యులు సులభంగా డబ్బు సంపాదన కోసం నిందితులు తమ పరిచయం వున్న ద్వారా గంజాయిని రైలు ద్వారా అక్రమ రవాణా చేసేందుకు సిద్ధపడ్డారు. ఈ రెండు ముఠా సభ్యులు ఆంధ్ర, ఒడిషా సరిహద్దులోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో తక్కువ ధరకు గంజాయిని కోనుగోలు చేసేవారు. కోనుగోలు చేసిన గంజాయిని ఎక్కువ ధరకు, హైదరాబాద్, మధ్య ప్రదేశ్ మహరాష్ట్రల్లో అమ్మేందుకు సిద్దపడి. నిందితులు రెండు వేర్వేరు రైళ్ళల్లో ఇతర రాష్ట్రాలకు బయలుదేరారు. వీరికి వీరు ప్రయాణించే మార్గాల్లో పోలీసులు తనీఖీలు నిర్వహిస్తున్నట్లుగా సమాచారం రావడంతో నిందితుల్లో వారి వద్ద వున్న గంజాయిని వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో విక్రయించాలనుకోవడంతో పాటు మరో స్మగ్లర్ జ్యోతి ప్రకాశ్ పోలీసులకు అనుమానం రాకుండా వుండేందుకుగాను భువనేశ్వర్ నుండి వచ్చిన రైలులో కాకుండా, మరో రైలులో హైదరాబాదుకు వేళ్లేందకు వరంగల్ లో దిగి రైల్వే స్టేషన్ ముందుగా ఉండగా, మిగితా ఇద్దరు నిందితులు శివనగర్ ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుచుండగా వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు తనీఖీ లు నిర్వహిస్తున్న ఇంతేజార్ గంజ్, మిల్స్ కాలనీ పోలీసులు తనీఖీలు నిర్వహిస్తుండగా నిందితులను అనుమానంతో పోలీసులు తనీఖీ చేయగా ఇంతేజార్ గంజ్ పోలీసులు జ్యోతి ప్రకాశ్ వద్ద 17 కిలోలు గంజాయిని, మిల్స్ కాలనీ పోలీసులు మరో ఇద్దరు నిందితులు మెహెర్, మోహన్ చలన్ వద్ద 33 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోని వారిని తదుపరి విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్ తరలించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన వరంగల్ ఏసిపి బోనాల కిషన్, ఇన్స్పెక్టర్లు. శ్రీనివాస్, సురేష్, ఎస్ఐ లు సాయి ప్రసన్న కుమార్, వెంకన్న, హెడ్ కానిస్టేబుల్, రవీందర్ రెడ్డి, శివకృష్ణ, ఉపేందర్ తోపాటు స్థానిక రైల్వే ప్రొటెక్షన్ పోలీసులను డిసిపి అభినందించారు.

# బిఆర్ఎస్‌కు ఓట్ల అడిగే నైతిక హక్కు లేదు

## సతీష్ డిమాండ్



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 13, మనం న్యూస్ :** నియోజక వర్గంలో దళిత బంద్ ఆపిన నాయకులు ఎవరు ఇప్పటివరకు ఎంత మంది కి ఇచ్చారు రెండవ విడతలో దాదాపు 11 వందల మంది కి ఇస్తామన్నారు దళితులకు దళిత బంద్ అపినందుకు దళితులను ఓటు అడిగే హక్కు బీ ఆర్ ఎస్ కు లేదు అని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వరంగల్ వెస్ట్ నియోజక వర్గ ఇంచార్జి కొలి పాక సతీష్ అన్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో మాట్లాడుతూ 11 వందల కుటుంబాలను అడ్డుకున్న నాయకులు ఎవరు ఇప్పటి వరకు దళితులకు దళిత బంద్ నియోజక వర్గంలో ఏ మండలంలో ఎంత మంది కి ఇచ్చారు లిస్ట్ బయట పెట్టాలి రాష్ట్రంలో వచ్చి ఇక్కడి నియోజక వర్గంలో దళిత బంద్ రాకపోవడానికి కారకులు ఎవరు ఈ నియోజవర్గానికి చెందిన నాయకులు ఐతే ఇక్కడి ప్రజల కోసం అభివృద్ధి పనులు చేస్తారు ఇక్కడి వారు కాకపోవడం వల్ల ఆ నాయకుడు అడ్డుకుంటున్నారు. కాబట్టి నియోజక వర్గంలో దలితులరా ఇలాంటి నాయకులకు ఓటు వేయకండి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి ఆ నాయకుడు కుళ్ళు కుతంత్రం చేస్తున్నాడు స్థానికుడు కాకుండా ఇప్పుడే ఏలా కుట్ర పన్నుతున్నారని ప్రజలు మెల్కొనలని ఇప్పుడున్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆనాడు కెసిఆర్ మాట తప్పారు ఈరోజు నేను అపిచ్చునని ఒక నాయకుడు అలాగే ఇప్పటికే ప్రభుత్వం దగ్గర ఖజానా లేదని ఒక ప్రచారం కొందరు కాంట్రాక్టర్లు చేసిన పనికి బిల్లులు రావడం లేదని కనిసం గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేని ప్రభుత్వం అలాగే సబ్ ప్లాన్ నిధులు ఏమైనవి అని అడుగుతున్నా గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎన్ని సబ్సిడీలు ఉండేవి ఇప్పుడు ఆ సబ్సిడీలు ఎమైనవి ఆ నిధులు ఎటు మళ్లించారు అగ్రీ కల్చర్ నిధులు ఎవి రైతులకు రుణ మాఫీ అన్నారు కానీ ఎక్కడా కనిపించడం లేదని గతంలో ఇక్కడి ప్రజలు కడియం శ్రీహరి మనతత్వం తెలియకుండా గెలిపించారు. మొదట 1994 లో 44 వేల మెజారిటీ ఇచ్చిన ప్రజలు 1999 లో కేవలం 4 వేల మెజారిటీ మాత్రమే ఇచ్చారు యువకులు రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చిన కడియం శ్రీహరి గారు 74 సంవత్సరాలు దాటిన కడియం శ్రీహరి రాజ్యం ఎలుతనంటున్నడు తన మాటల్లోనే నిజాయితీ లేదు ఈ నియోజవర్గానికి చెందిన దళితులు ఇంకా లేరా వారిని ఆశీర్వదిస్తే తప్పేంటి ప్రజలు చైతన్య వంతులు అయ్యారు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అర్థం చేసుకునే పరిస్తితి వచ్చింది శ్రీహరీ గారు మీరు ఇంకా ప్రజల్ని మభ్యపెట్టి గెలుస్తానని చెప్పడం మీ భ్రమ మాత్రమే అని తెలుపు చున్న శ్రీహరీ గారు వచ్చె ఎన్నికల్లో ఘనపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలుపు చున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల మల్లేశం. బిసి సెల్ జిల్లా కార్యదర్శి కోలా శ్రీనివాస్ గౌడ్.మండల నాయకులు పోలే పల్లి.సంపత్ రెడ్డి.కుంభం ఉపేందర్. జంపాల శ్రీనివాస్.నీలా రాము.గుర్రం సోమయ్య.పొన్న శేఖర్.చికెన్ శ్రీనివాస్ రెడ్డి.కళకొల రఘు. సమ్మయ్య.గట్టయ్య తదితరులు పాల్గొన్నారు